

చిన్నశంకరంపేట: గవ్వలపల్లిలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏకే గంగాధర్‌రావు



చిన్నశంకరంపేట: అంబాజిపేటలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న జడ్పీటీసీ పట్లోరి మాధవి

# ఔర్ ఏక్ ధక్కా... కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం పక్కా

- రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ ధీమా
- 'అన్నపూర్ణ పథకం' ద్వారా ప్రతి కుటుంబానికి సన్నబియ్యం
- నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ ఇంటింటా ఎన్నికల ప్రచారం

రామాయంపేట/చిన్నశంకరంపేట/నిజాంపేట/మెదక్ రూరల్, నవంబర్ 23: తెలంగాణ సాధించిన కేసీఆర్ ఔర్ ఏక్ ధక్కా.. హ్యాట్రిక్ సీఎం కావడం పక్కా అని, మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి లక్ష ఓట్ల మెజార్టీతో విజయం సాధిస్తారని రామాయంపేట పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి ధీమా వ్యక్తం చేశారు. గురువారం రామాయంపేట పురపాలికలో పట్టణాధ్యక్షుడు, కౌన్సిలర్లు నాగరాజు, దేమె యాదగిరి, సుందర్ సింగ్, చిలుక గంగాధర్, మల్యాల కవిత, చంద్రపు శోభ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదగిరి వేర్వేరుగా ఎన్నికల ప్రచారాలను చేపట్టారు. ముందుగా ఐదో వార్డులోని హనుమాన్ దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం పురపాలికలోని మూడో వార్డు లో బీడీలు చుట్టేవారితో చైర్మన్ పుట్టి విజయలక్ష్మి బీడీలు చూడుతూ ప్రచారం చేస్తూ బీడీ కార్మికులకు ఆసరా పింఛన్లు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. కోమటిపల్లి, ఎనిమిదో వార్డులో చైర్మన్ జితేందర్ గౌడ్ ప్రచారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కన్నపురం కృష్ణాగౌడ్, బాలుగౌడ్, ఇమ్రాన్, రమేశ్, బీర రమేశ్, గుండ్ల నర్సింహులు, అవుసుల రవి, ఆసీఫ్, చంద్రం, పోచయ్య, వెంకన్న తదితరులు ఉన్నారు.

☛ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే తెల్లరేషన్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 'అన్నపూర్ణ పథకం' ద్వారా సన్నబియ్యం అందిస్తామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏకే గంగాధర్ రావు తెలిపారు. గురువారం గవ్వలపల్లి, కొర్విపల్లి గ్రామాల్లో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి మద్దతుగా ఆయన ఇంటింటికీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర్‌రావు గడపగడపకూ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో వివరాలను ప్రజలకు వివరించారు. అంబాజీపేటలో జడ్పీటీసీ మాధవి, చిన్నశంకరంపేటలో మాజీ సర్పంచ్ కుమార్‌గౌడ్, రుద్రారంలో సర్పంచ్ లక్ష్మణ్, మండలంలోని వివిధ గ్రామాల్లో సంబంధిత గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో రైతు బంధు అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు రాజు, ఎంపీటీసీ యాదగిరి సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్‌విండో చైర్మన్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

☛ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని వెంకటాపూర్(కె) బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అక్కల దుబ్బరాజు అన్నారు. గురువారం బీఆర్ఎస్ సీనియర్ నేతలు దయాకర్, సిద్ధిరాములుతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పథకాలను, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజు, అనిల్, సత్తయ్య, స్వామి తదితరులు ఉన్నారు.

☛ మెదక్ మండలంలోని కోంటూర్ ఖాజిపల్లిలో గురువారం బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆత్మకమిటీ చైర్మన్ ఆంజగౌడ్ బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ గడపగడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి పద్మాదేవేందర్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు.



రామాయంపేట: మున్సిపల్ మూడో వార్డులో ప్రచారం చేస్తూ బీడీలు చూడుతున్న వైస్ చైర్మన్ విజయలక్ష్మి



చిన్నశంకరంపేట: మిర్జాపల్లిలో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు యాదగిరి



వెంకటాపూర్(కె)లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దుబ్బరాజు, దయాకర్



చిన్నశంకరంపేట: రుద్రారంలో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ లక్ష్మణ్



రామాయంపేట: కేసీఆర్ కాలనీలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కాలనీ వాసులు

## ఓటేసిన వయో వృద్ధులు

- ఇంటికి వెళ్లి ఓటేయించిన ఎన్నికల అధికారులు

రామాయంపేట, నవంబర్ 23: 'ఎనభై ఏండ్లు' దాటిన వృద్ధులకు ఎన్నికల అధికారులు వారి ఇంటివద్దే ఓటుహక్కు అవకాశాన్ని కల్పించారు. గురువారం రామాయంపేట పట్టణంతోపాటు మండలంలోని సుతారిపల్లి, ఆర్.వెంకటాపూర్, కోనాపూర్, డి.ధర్మారం తదితర గ్రామాల్లో ఎన్నికల అధికారులు గ్రామంలోని బీఎల్‌వోల ద్వారా ఓటరు జాబితాను చూసి వృద్ధుల ఇంటికి నేరుగా వెళ్లి ఓటు హక్కును కల్పించారు. గతంలో కాళ్లు మంచిగ ఉన్నన్ని రోజులు పోలింగ్ కేంద్రానికి పోయి ఓటును వేసి వచ్చే వారమని ఈ సారి నేరుగా అధికారులే ఇంటికి రావడంతో వృద్ధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఓటు హక్కు కార్యక్రమంలో ఎన్నికల అధికారులు అమరశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, పాండు, సందీప్, సిద్ధరాములు, సతీశ్, బీఎల్‌వోలు ఉన్నారు.



రామాయంపేట: ఆర్.వెంకటాపూర్‌లో ఓటేసిన ఎనభై ఏండ్ల వృద్ధుడు



రామాయంపేట మండలంలోని సుతారిపల్లిలో ఓటేసిన ఎనభై ఏండ్ల వృద్ధుడు

## ఎన్నికల విధుల్లో అలసత్వం వద్దు

- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వీవోఏలు, వార్డెన్ సస్పెండ్
- ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా

మెదక్, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ): ఎన్నికల విధుల్లో అలసత్వం వద్దని, ప్రభుత్వ ఉద్యోగులంతా కేంద్ర ఎన్నికల సంఘం పరిధిలో పనిచేయాలని గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా అధికారులను సూచించారు. చేగుంట మండలం చందాయిపేటకు చెందిన ఎ.పద్మ వీవోఏ, నాగాపూర్ వీఏవో యాదగిరిని జిల్లా ఎన్నికల అధికారి విధుల నుండి తొలిగించారు. ఎన్నికలు నియమావళికి విరుద్ధంగా ఎ.పద్మ భర్త స్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరిన ఫొటోను సీ-విజిల్ యాప్‌లో ఏపీఎంకు ఫిర్యాదు అందింది. ఆ ఫిర్యాదును జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో, ఏపీఎం, పంచాయతీ కార్యదర్శి, ఎఫ్ఎస్‌టీ, ఫ్లయింగ్ స్క్వాడ్ అందరి సమక్షంలో విచారించారు. ఆధారాలు పరిశీలించగా నిబంధనలు ఉల్లంఘించినట్టు తేలిందని అందుకే ఆమెను విధులు నుంచి తొలిగించారు. హవేళీ ఘనపూర్ మండలం నాగాపూర్ వీఏవో యాదగిరి ఎన్నికల్లో గ్రామ మహిళా సంఘాలను మభ్యపెడుతూ సౌభాగ్యలక్ష్మి పథకం కింద రూ.3 వేలు ప్రభుత్వం నుంచి వస్తాయని ప్రచారం చేశాడు. దీంతో గ్రామం ప్రతినిధులు జిల్లా జనరల్ పరిశీలకుడు పృథ్వీరాజ్‌కు ఫిర్యాదు చేయగా జిల్లా ఎన్నికల అధికారిని విచారణకు ఆదేశించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారుల బృందం నివేదికను అనుసరించి నాగాపూర్ వీవోఏ యాదగిరిని విధుల నుంచి తొలగించారు. పాపన్నపేట మండలం కొత్తపల్లిలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలో వార్డెన్ విధుల్లో నిర్లక్ష్యం వహించి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు ఫిర్యాదు మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి నివేదిక ఆధారంగా వార్డెన్ మనోహర్‌ను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ ప్రచారాల్లో పాల్గొనకూడదని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న సీసీఏ రూల్, ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవలసివస్తుందని ఆయన హెచ్చరించారు.



చిన్నారుల తల్లితండ్రులను శాలువాతో సన్మానిస్తున్న శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి బ్రహ్మాజీ, పాఠశాల బృందం

## విద్యార్థినులు క్రమశిక్షణను పాటించాలి

- జిల్లా శిశు సంక్షేమ అధికారి బ్రహ్మాజీ

రామాయంపేట, నవంబర్ 23: విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటే సమాజంలో పేరు ప్రతిష్టలు సాధిస్తారని శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి బ్రహ్మాజీ, సీడీపీవో స్వరూపా, గురుకుల ప్రిన్సిపాల్ సరళాదేవి పేర్కొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా గురువారం రామాయంపేట పట్టణంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి బాలల దినోత్సవ కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన చేపట్టారు. ఎక్కడైనా బాల్యవివాహాలు, వరకట్న వేధింపులు జరుగుతుంటే తమకు గాని, చైల్డ్ హెల్ప్‌లైన్ 181, 1098, 100లకు ఫోన్లు చేయాలన్నారు. ఓటు హక్కు వచ్చిన వారు కచ్చితంగా ఈనెల 30న ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మిషన్ శక్తి మహిళా సాధికారిక కేంద్రం జిల్లా మిషన్ కోఆర్డినేటర్ సంతోష, మహిళా సాధికారిత టీం జనరల్ అధికారి కవిత, నాగమణి, ఎస్ఎఫ్ఎల్ లక్ష్మణ్, సూపర్‌వైజర్ సృజన పాల్గొన్నారు.

## పరిస్థితి విషమించి వ్యక్తి మృతి

చిన్నశంకరంపేట, నవంబర్ 23: చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని మడూరులో గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని మడూర్ గ్రామానికి చెంది న కాడిగళ్ల బాబు (36) ఈ నెల 17న ఇంటి నుండి బయటకు వెళ్లి, తిరిగి ఇంటికి వచ్చి వాంతులు చేసుకున్నాడు. వాంతులు ఎందుకు చేసుకుంటున్నావని తండ్రి అడగగా గడ్డి మందును తాగానని చెప్పడంతో చికిత్స నిమిత్తం నార్సింగ్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. దవాఖానలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు.మృతుడి భార్య ఫిర్యాదు మేరకు చిన్నశంకరంపేట ఎస్సై నారాయణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.